విశాలాంధ్ర శ్రీకాకుళం
గురువారం 18, సెప్టెంబర్ 2025



రక్షణ గోడ నిర్మించండి..

విశాలాంధ్ర-మందస: మండలం డిమిరియా గ్రామంకు అనుకొని ఉన్న సునాముది గెడ్డకు రక్షణ గోడ పూర్తిగా లేదు. దీంతో వర్షాకాలంలో ఈ గెడ్డలో ఉధృతంగా నీరు ప్రవహించి కోతకు గురి కావడంతో ఈ గెడ్డకు సమీపంలో ఉన్న నివాస గృహాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తమ గ్రామంలోకి నీరు ప్రవేశించకుండా ముంపుకు గురి కాకుండా రక్షణ గోడ నిర్మించాలని దశాబ్దాలు తరబడి గ్రామ ప్రజలు కోరుతున్న వారి చిరకాల వాంఛ నేటికీ నెరవేరకుండా కలగా మిగిలిపోయింది. ఈ విషయంపై ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ శాఖల నుంచి స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి జరుగుతున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో భాగంగా తమ గ్రామాన్ని సందర్శించి రక్షణ గోడ నిర్మించడానికి చర్యలు చేపడతామని హామీలు ఇచ్చి ఎన్నికలు ముగిసిన తర్వాత మరచి పోతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి సునాముది గెడ్డకు రక్షణ గోడ నిర్మించడానికి తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మండల కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర, కొత్తూరు : మండల కేంద్రం కొత్తూరులో మండల బీజేపీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావు ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ముందుగా కొత్తూరు శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రధాని నరేంద్రమోదీ పేరు మీద విశేష పూజలు నిర్వహించారు. అనంతరం కొత్తూరు ఆర్టీసీ కాంప్లెక్స్‌లో భారీ కేక్‌ను బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కటింగ్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పళ్ళు, బ్రెడ్ పంచిపెట్టారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో కొత్తూరు మండల బీజేపీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావుతో పాటు బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు వలరౌతు ప్రసాదరావు, బీజేపీ మండల నాయకులు చోడవరపు నరసింహ మూర్తి, బీజేపీ మహిళా నాయకురాలు కాపల దమయంతి, విశ్వాహిందూ పరిషత్ సభ్యులు పొగిరి రవి, చోడవరపు బాలకృష్ణ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

హౌసింగ్ బిల్లులు మంజూరు చేస్తాం : మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని వాటికి సంబంధించి హౌసింగ్ బిల్లులను మంజూరు చేస్తామని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో పిఎంఏవై (యు) అర్బన్ హౌసింగ్ నకు సంబంధించిన ఒక కార్యక్రమంలో అంగీకార్-2025 బ్రోచర్‌ను కమిషనర్ నడిపేన రామారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో ఇల్లు లేని పేదవారికి సొంత ఇల్లు కోసం పట్టణ ప్రాంతాల్లో 2.0 సెంట్లు భూమిని కేటాయించడం జరుగుతుందని, అలాగే పిఎంఏవై (యు) క్రింద గతంలో వివిధ దశలలో ఆగిపోయిన ఇళ్లను పూర్తిచేసి గృహప్రవేశం చేయాలని తెలిపారు. అందులో గతంలో ఆగిపోయిన బిల్లులను కూడా పూర్తి చేయడం జరుగుతుందని, అలాగే ప్రధానమంత్రి సూర్యఘర్ ఉపయోగించి విద్యు త్ సౌకర్యం పొందాలని తెలిపారు. సొంత ఇల్లు లేని వారికి ప్రభుత్వం ఇల్లు ఇచ్చి పేదవాడి సొంత ఇంటి కల ఈ పథకం ద్వారా నెరవేర్చుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిట్కో సిబ్బంది, మెప్మా సిబ్బంది మరియు హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

రెండు ప్రధాన రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

విశాలాంధ్ర కొత్తూరు గొట్ట- నివగాం (వయా గులుమూరు) సోమరాజపురం వరకు బి.టి రహదారి నిర్మాణానికి అలాగే మండలంతో కదుం గ్రామ ప్రధాన రహదారి నిర్మానానికి 25 లక్షల రూపాయలు వ్యయం తో గల పనులకు ఏమ్మెల్యే మామిడి భూమి పూజ చేసారు . ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు వైస్ ఎంపీపీ లోతు గడ్డ తులసి వం ప్రసాద్ రావు టీడీపీ మండల కమిటీ అధ్యక్షులు ఏ. మాదవ్. రావు పిఏసి ఎస్ చైర్మన్ మాతల గాంధీ దళిత నాయుకులు టీ. తిరుపతి రావు టీడీపీ నాయకులు ఆగత ముడి. అరుణ కుమార్ ఆకులతంపర సర్పంచ్ నాగల్ల అప్పన్న స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి పెరియార్ రామస్వామి

వాకర్స్ గవర్నర్ కొంక్యాన మురళీధర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: దేశంలో బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి పెరియార్ రామస్వామినాయకర్ అని వాకర్స్ ఇంటర్నేషనల్ 102 గవర్నర్ కొంక్యాన మురళీధర్ అన్నారు. రామస్వామి నాయకర్ 146వ జయంతి సందర్భంగా కొంక్యాన గోవిందరాజులు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నగరంలోని జ్యోతీరావ్‌పూలే పార్క్‌లో ఏర్పాటు చేసిన పెరియార్ రామ స్వామి నాయకర్ విగ్రహానికి బుధవారం పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ దేశంలో దక్షిణాది రాష్ట్రాల ప్రజల హక్కులు కోసం, అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన నేత పెరియార్ అన్నారు. స్త్రీల హక్కులు కోసం నిరంతరం పోరాటం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఏపీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్ మాట్లాడుతూ దేశ జనాభాలో 85 శాతం బిసి, ఎస్‌సి, ఎస్‌టి మైనార్టీలే ఉన్నారని, వీరందరి హక్కులు కోసం బ్రిటిష్ ఇండియాలో పోరాడిన తొలితరం నాయకుల్లో పెరియార్ ఉంటారని, అటువంటి మహనీయుడి విగ్రహాన్ని తన తండ్రి ట్రస్టు తరవున ఏర్పాటు చేసేందుకు అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ మందిర కమిటీ ప్రతిని ధులు ఎం.వి.ఎస్.ఎస్.శాస్త్రి, నక్క శంకరరావు, గుత్తు చిన్నారావు, పూలే పార్కు ప్రతినిధులు ఎల్. నాగరాజు, ఎం.శంకరరావు, వై.శ్రీనివాసులు బి.శంకరరావు, ఆర్.శంకరరావు, రౌతు సుమతీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

అరుణాచలం సన్నిధిలో స్నేహాంజలి భరతనాట్యం

- అభినందించిన వివిధ రంగాల ప్రముఖులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: తమిళనాడు రాష్ట్రం అరు ణాచలంలోని అరుణాచలేశ్వరుని దేవాలయ ప్రాంగణంలో జిల్లాలోని పొందూరు మండలం లచ్చయ్యపేట గ్రామానికి చెందిన సనపల స్నేహాంజలి ప్రదర్శించిన భరతనాట్యం భక్తులను, ఆహుతులను అలరించింది. స్నేహాంజలి శ్రీకా కుళం నగరంలో శ్రీ చైతన్య పాఠశాలలో 9వ తరగతి చదు వుతుంది. తల్లిదండ్రులు తేజస్వి, సత్య కుమార్ ప్రోత్సా హంతో కాకినాడకు చెందిన సౌమ్య మల్లికార్జున నృత్య దర్శకత్వంలో శిక్షణ పొందిన ఈమెకు అరుణా చలం దేవస్థానం నుండి ప్రద ర్శనకు అందిన ఆహ్వానం మేరకు స్వామి సన్నిధిలో నృత్య ప్రదర్శన చేసిం ది. స్నేహాంజలిని ఆలయ ప్రధాన అర్చకులు, అధికారులు జ్ఞాపికతో సత్కరించారు. చిన్న వయసులోనే భారతీయ సంప్రదాయ నృత్య ప్రదర్శనలను ఆధ్యాత్మిక కేంద్రాల వద్ద ప్రదర్శించి అందరి మన్ననలు అందుకుంటున్న స్నేహం జలిని వాకర్స్ ఇంటర్నేషనల్ 102 గవర్నర్ కొంక్యాన మురళీధర్, ఏపీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్, జె.సి.ఐ శ్రీకాకుళం మెయిన్ కార్యదర్శి తమ్మినేని ఉషారాణి, వివిధ రంగాల ప్రముఖులు, లచ్చయ్యపేట గ్రామస్తులు అభినందించారు.

పెద్దగూడలో వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-హిరమండలం: మండలంలోని మర్రిగూడ సచివాలయం పరిధిలోని పెద్దగూడ గ్రామం లోబుధవారం స్వస్థ నారి స్వస్థ పరివార్ అభియాన్ కార్యక్రమం హిరమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రవైద్యా ధికారి డా. పీ సాయి కుమార్ లంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యా ధికారి సాయి కుమార్ కొండూరు గ్రామాల ప్రజలనిద్దేశించి కార్యక్రమం ప్రయోజనాలు తెలియచేశారు. ఈ కార్యక్రమం ద్వారా గర్భిణీ స్త్రీ లకు వైద్య సేవలు అం దజేశారు. శిశువులకు పుట్టినరోజు నుండి 16ఏళ్ల వరకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని కొనియా డారు. ఈ కార్యక్రమంలో హెచ్ వి రోజారమణి, ఎం ఎల్ హెచ్ పీ అశోక్, ఎం పీ ఏచ్ ఏలు జి రామా రావు, రేవతి 104 సిబ్బంది శివకుమార్, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ మోడల్ స్కూల్ నిత్యవసర సరుకుల గిడ్డంగి ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-జలుమూరు: మండల కేంద్రం సారవకోటలో ఏపీ మోడల్ స్కూల్ మంజూ రు చేయాలని అలాగే గతంలో ఉన్న నిత్యవ సర సరుకుల గిడ్డంగిని పునర్నిర్మానం చేపట్టా లని జనసేన పార్టీ మండల శాఖ నాయకులు బచ్చల పృథ్వి టిడిపి నేత లోపింటి రాము స్థానిక శాసనసభ్యులు బగ్గు రమణమూర్తిని వినతిపత్రం ద్వారా కోరారు. పురాతన సమితి కేంద్రంగా పేరొందిన సారవకోట గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎమ్మెల్యేని హృదయపూర్వకంగా కోరారు.

కామ్రేడ్ పైలా చంద్రమ్మ 5వ వర్ధంతి సభను విజయవంతం చేయండి

బొడ్డపాడు అమరవీరుల స్మారక భవనం వద్ద కరపత్రావిష్కరణ

విశాలాంధ్ర-పలాస: శ్రీకాకుళ సాయుధ పోరాట యోధురాలు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కామ్రేడ్ పైలా చంద్రమ్మ 5వ వర్ధంతి సందర్భంగా కాశీబుగ్గ పీకేఆర్ కళ్యాణ మండపంలో ఈ నెల 25న ఉదయం 10 గంటలకు జరగనున్న స్మారక సభను విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్, సహాయ కార్యదర్శి వంకల మాధవరావులు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం మండలం బొడ్డపాడు అమరుల స్మారక మందిరం వద్ద కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైలా చంద్రమ్మ 2020 సెప్టెంబరు 23న అనారోగ్యంతో కరోనాకు గురై అమరత్వం చెందారని తెలిపారు. బాలల సంఘం నుండి మొదలుకొని ఆరు దశాబ్దాల పైబడిన కాలం విరామం లేకుండా పోరాడిన యోధురాలు చంద్రమ్మని తెలిపారు. 13 సంవత్సరాల జైలు జీవితాన్ని చంద్రమ్మ అనుభవించారనీ విప్లవమే ఆశగా శ్వాసగా జీవించారని అన్నారు. కామ్రేడ్ చంద్రమ్మ చివరి వరకూ ప్రజల కోసం పని చేశారని తెలిపారు. శ్రీకాకుళంలో ఉద్యమాలు స్తబ్ధతకు గురైన తర్వాత పోరాటాలు గోదావరిలోయకి విస్తరించాయనీ దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో భారత విప్లవోద్యమం కొనసాగుతుందని ప్రకాష్, మాధవ్ వివరించారు. విప్లవోద్యమంలో అమరులైన వారిని స్మరించుకోవడం అంటే వారి ఆశయ సాధనకు అంకితమవ్వడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పి డి యస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. వినోద్, పీవోడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ, ఏఐకెయంఎస్ జిల్లా నాయకులు గొరకల బాలకృష్ణ, ఐఎఫ్టీయు జిల్లా నాయకులు జుత్తు వీరాస్వామి,

అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి మామిడి భీమారావు, అరుణోదయ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామారావు , సోమేశ్వ రరావు , పలు ప్రజా సంఘాల నాయకులు వంకల పాపయ్య, రాపాక మాధవరావు, బర్ల గోపి, పోతనపల్లి మల్లేశ్వరరావు, జె. అప్పయ్య, గర్తం కామేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

మనబడి మన భవిష్యత్తు పనులు పూర్తి చేయాలి

ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్వీ రమణమూర్తి

విశాలాంధ్ర-గార: గత ప్రభుత్వంలో అసంపూర్తిగా ఉన్న రెండో ఫేజ్ నాడు నేడు పాఠశాలలతో పాటుగా కొత్తగా ఎంపిక చేయబడ్డ మనబడి మన భవిష్యత్తు పథకం కింద చేపట్టిన పాఠశాల పనులు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చంధంగా అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయని వెంటనే ఆ పనులు పూర్తి చెయ్యాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్వీ రమణమూర్తి కోరారు. మండలంలోని అంపోలు, శ్రీకూర్మం, మత్సలేశం,సెగిడి పేట, కొర్ని పాఠశాలలను సందర్శించి విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల శ్రీకూర్మం నందు ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రణస్థలం మండలంలో పాతర్లపల్లి ఘటన చూసిన తర్వాత అయినా అధికారుల, ప్రభుత్వం నుండి కనీస స్పందన లేకుండా ఉండడం సరికాదన్నారు. తల్లికి వందనం పేరిట కార్పొరేట్ పాఠశాలకు ఊతమిస్తూ ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కొరత పట్ల పట్టనట్లుండటం సరికాదని, మనబడి మన భవిష్యత్తు పాఠశాలల ఖాతాలో ఉన్న నిధులు కూడా తీయనీయకుండా, పనులు చేయకుండా ప్రభుత్వమే మోకాలు అడ్డం

ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా మనబడి మనభవిష్యత్ పనులను పూర్తి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నూతన మూల్యాంకన విధానాన్ని పునర్ సమీక్షించాలని ఒకటి,రెండు తరగతులకు జబ్లింగ్ లేకుండా చూడాలని, ఉన్నత పాఠశాలన్నింటికీ డేటా ఎంట్రీ ఆపరేటర్లను మంజూరు చేయాలన్నారు. క్లస్టర్ స్థాయిలో పాఠశాలల ఆన్లైన్ పనులు పూర్తి చేయడానికి ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ, మండల నాయకులు ఎం.తేజ ప్రధానోపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిజిటల్ చెల్లింపులపై అవగాహన

- ఆర్‌బిఐ కరపత్రం విడుదల

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని స్థానిక ఐతమ్ కళాశాలలో బుధవారం ఎంబిఏ విద్యార్థుల కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్‌షాప్ ను నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. ఆంజనేయులు, ప్రాజెక్ట్ మేనేజర్ వి. అశోక్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహిస్తూ, డిజిటల్ చెల్లింపులపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ వర్క్‌షాప్‌కు శ్రీకాకుళం లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పేడాడ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డిజిటల్ చెల్లింపుల పద్ధతులను అలవాటు

చేసుకోవాలి అని అన్నారు. . అనంతరం రిసోర్స్ పర్సన్లు ఎస్. హరిబాబు, ఎ.హరినాథ్, ట్రైనర్లు యు. రాజేష్ మరియు పి.రుద్ర విద్యార్థులకుడిజిటల్ బ్యాంకింగ్ వ్యవస్థ, డిపాజిట్ పద్ధతులు, మరియు బ్యాంకింగ్ సేవల వినియోగంపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో కళాశాల కోశాధికారి టి నాగరాజు, ప్రిన్సి పాల్ ఎఎస్ శ్రీనివాస్ రావు, డీన్ డి. విష్ణుమూర్తి, హెచ్ఒడీ ప్రొఫెసర్ బి. శివకుమార్, ప్రొఫెసర్ కె. వేణు గోపాల్,కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు మరియు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

వాడి వేడిగా మండల సర్వసభ్యసమావేశం

విశాలాంధ్ర-హిరమండలం: బుధవారం ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ తూలుగు మేనక అధ్యక్షతన మండలసర్వ సభ్య సమావేశం వాడివేడి గా ఎంపీడీఓ ఆర్ కాశీ ప్రసాద్ అధ్యర్యంలో జరిగింది. మండలంలోని రైతులకు యూరియా సరిగ్గా అందలేదని పి ఎ సి ఎస్ అధ్యక్షులు గోళ్ళ సింహచలం ఏ వో బి సంధ్య ను నిలదీశారు. ఈ సందర్భం గా ఏవో మాట్లాడుతూ వరి చేను లో యూరియా ఎక్కువ గా వాడడం వల్ల క్యాన్సర్ కి కార కం అవుతుందని జవాబు ఇచ్చారు. 17 నుంచి 19వ తేది లోపు వాహన మిత్ర పథకం నకు ఆటోలు వ్యాన్ లు నడిపే వారు నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ కోరారు. గ్రామాలు ఎప్పుడయితే స్వచ్ఛత గా ఉంటాయొ అప్పుడు రాష్ట్రం అభివృద్ధి చెందినట్లు అని ఈఓ పిఆర్‌డి డి.గోవిందారావు తెలియజేశారు. వంశధార ఆర్టీసి పంచాయతీ లో పూర్తిగా మౌళికవసతులు కలిపించడం లేదని సర్పంచ్ యాందవ ప్రసాద్ రావు తెలిపారు. భూమి లేనివారికి పాస్ బుక్ లను రెవిన్యూ అధికారులు అందజేస్తున్నారని జడ్పీటీసీ

పీ బుచ్చి బాబు సభ ద్రుష్టి కి తెచ్చారు. ఈ కార్యక్రమం లోవై స్ ఎంపీపీ లు వంగ పల్ల సావిత్రి, ఎస్ వైకుంఠ రావు ఎంపీటీసీ సభ్యులు బెవర గంగాధర్, మీసాల రజని, తల్ల శంకర్ రావు, కో అప్షన్ మెంబెర్ విష్ణు ప్రసాద్ పండా, ఎ ఎంసి చైర్మన్ మామిడి రామకృష్ణ, సర్పంచ్‌లు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సమస్య అధికారుల దృష్టికి తీసుకువెళ్లండి

కర్మయోగి ద్వారా గిరిజన గ్రామాలభివృద్ధి కేంద్ర పరిశీలకులు రాహుల్ పురాణ

విశాలాంధ్ర-మెలియాపుట్టి: మారుమూల గిరిజన గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను గ్రామానికి సందర్శించే అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాలని కేంద్ర పరిశీలకులు రాహుల్ పురాణ అన్నారు. మండలంలో గల బందపల్లి గ్రామంలో బుధవారం పర్యటించి, గ్రామంలోనున్న ప్రజలతో జరిగిన కర్మయోగి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్మయోగి అనే కార్యక్రమం ఎందుకు నిర్వహించ బడుతోంది, దానికి సంబంధించి గిరిజన గ్రామాలకు, ప్రజలకు ఎటువంటి లాభాలు ఉంటాయో వాటిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం కర్మయోగి కార్యక్రమం ద్వారా 500 కుటుంబలు నివసిస్తున్న ప్రతి గిరిజన గ్రామాన్నీ అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని కేంద్ర పరిశీలకులు రాహుల్ పురాణ తెలిపారు. కర్మయోగి కార్యక్రమం ద్వారా ఐదు రోజుల పాటు గ్రామంలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి గిరిజన ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుంటారని, మీమీ గ్రామాలలో

ఉన్న ప్రతి సమస్య అధికారుల దృష్టిలో కి తీసుకొని వెళ్లాలని అనేక అంశాలను తెలియజేశారు. సీతంపేట ఐసిడిఏ ఏపీవో చిన్నబాబు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా 11 వేల గిరిజన గ్రామాలలో 34 గిరిజన గ్రామాలను ఎంపిక చేసి ఈ కర్మయోగి కార్యక్రమాన్ని ఆయా గ్రామా లలో నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పరిశీలక బృంద స భ్యు లు తోపాటు జడ్పిటిసి సభ్యులు గూడ ఎండయ్య, మాజీ మండల ఉపా ధ్యక్షులు, పాతపట్నం ఏఎంసీ అధ్యక్షుల ప్రతినిధి బైరిసింగి దినకర్, తహసిల్దార్ బి. పాపారావు, ఎంఈఓ ఎస్ దేవేంద్రరావు, డిప్యూటీ ఎంపీడీవో తారకేశ్వరి, హౌసింగ్ ఏఈ గణేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఆనంద్, ఏపీఓ రవి, ఏపిఎం త్రినాధమ్మ, తోపాటు సర్పంచ్ బెజ్జి సరోజిని, వివిధ శాఖ అధికా రులు, నాయకులు, గ్రామస్తులు తదితరులున్నారు.

దసరా ఉత్సవాలకు శుభరాట

విశాలాంధ్ర -సోంపేట: ఈ మండలం కొర్లాం గ్రామంలో త్వరలో ప్రారంభం కానున్న దసరా నవ రాత్రి ఉత్సవాలకు బుధవారం శుభరాట కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. కొర్లాం సర్పంచ్ ప్రతినిధి రాంబుడ్డి గణపతి ఆధ్వర్యంలో పెద్దింటి ప్రసాద్, సునీల్‌కుమార్ దంపతుల చేతుల మీదుగా శుభరాటను వేశారు. గ్రామానికి చెందిన అన్ని వర్గాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భూములు అప్పగించకపోతే పోరాటం చేస్తాం

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం గొర్ల పాడు పంచాయతీలో సుమారు 15 ఎకరాల భూములు, చెరువుల కబ్జాకు గురై నవి.వాటిని అప్పగించకపోతే పోరాటం చేస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాలిన నారాయణస్వామి, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు చాపర సుందర్ లాల్ అన్నారు. ఈ మేరకు బుధవారం గొర్ల పాడు పంచాయతీ ఖాజూరు గ్రామంలో వారిసమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూములు కబ్జా చేసిన భూస్వాములకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. భూములను సంరక్షించేందుకు మనమంతా ఐక్యంగా పోరాటం చేయాలని తీర్మానించారు. కబ్జా చేసిన భూములను రక్షించేంత వరకు పోరాడుతామ న్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.ఆరేలమ్మ, అయినింటి లోకనాథం, సర్పంచ్ కె.వల్లభరావు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం బొరివంక సబ్‌స్టేషన్ పరిధిలో మాణిక్యపురం 11కేవీ, ఆర్డీఎస్ఎస్ పనులు నిమిత్తం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలైన బొరివంక, బొగిడియా పుట్టుగ, మునిపుట్టుగ, తుంగానపుట్టుగ, కొర్రాయిపుట్టుగ, దూగానపుట్టుగ, మాణిక్యపురం, బల్లిపుట్టుగ, కుసంపురం, వరక గ్రామ పంచాయితీ లోని గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫ రాలో అంతరాయం కలుగునని పలాస విద్యుత్తుశాఖ ఈఈ యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. గృహ, వ్యవసాయ కనెక్షన్ల వినియోగదారులు సహకరించాలని కోరారు.

శృతి మందిరంలో విష్ణు సహస్రనామ పారాయణం

విశాలాంధ్ర-ఆమదాలవలస: శ్రీ సత్యసాయి సేవా సమితి మెట్టక్కి వలస ఆమదాలవలస శృతి మందిరంలో నిర్వహించిన లలిత విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమంలో సామూహికంగా 153 మంది హాజరై సహస్రనామ పారాయణం చెసారు. ఈ కార్యక్రమం ఆముదాలవలస శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ కన్నే పల్లి వెంకట కామావదానుల ఆధ్వర్యంలో జరిగింది. శ్రీ సత్య సాయి సేవాసమితిలో ఈ లలితా సహస్ర కార్యక్రమానికి మహిళా విద్య సమన్వయకర్త ఆకెళ్ళ రామలక్ష్మి, ఇతర సమ న్వయకర్తలు బాధ్యతతో కార్యక్రమం నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆముదాలవలస కన్వీనర్ రవీంద్ర బాబు, జిల్లా వైద్య ఇన్చార్జ్ డాక్టర్ తాతయ్యలు, ప్రముఖ సంగీత ఉపాధ్యాయులు తమ్మశాంతి ఆధ్యాత్మిక గీతాలతోఈకార్యక్రమం రమ్యంగా జరిగింది. రామాచార్యుల ఆధ్యాత్మిక ప్రసంగంతో ముగి సినది.

ఏహెచ్‌సిలో స్వస్థనారీ, స్వస్థ పరివార్ కార్యక్రమం

విశాలాంధ్ర సంతబొమ్మాలి. సంతబొమ్మాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి స్వస్థ పరివార్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతబొమ్మాలి మండలం పిఏసిఎస్ చైర్మన్ కూచెట్టి కాంతారావు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు, కిషోర్ బాలికల కోసం ఈ పథకం ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సర్పంచ్ కళింగపట్నం లక్ష్మిఅప్పారా వు, ఎంపీటీసీ దూబ లక్ష్మివేణుగోపాల రాజ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పొలంలో విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



విశాలాంధ్ర- సోంపేట: ఈ మండలం పాలవలస గ్రామం కనకపేట వీధిలో నివశిస్తున్న పీతాంబరం ఈశ్వరరావు (45)అనే రైతు బుధవారం సాయంత్రం తన వ్యవసాయ పొలంలో పంటకు బోరుబావి నీరు విడిచిపెట్టే ప్రయత్నంలో విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందారు. సమీపంలో ఉన్నవారు గమనించి కొర్లాం సమీపంలో రోడ్డుపైకి తీసుకొచ్చారు. సమాచారం అందుకున్న అంబులెన్స్ కూడా సకాలంలో చేరినప్పటికీ పరిశీలించిన సిబ్బంది అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సోంపేట సీఐ మంగరాజు, బారువ ఎస్సై సూర్యనారాయణ పాలవలస గ్రామానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. అలాగే సంఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం సోంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సూర్యనా రాయణ మృతితో కుటుంబీకులు బోరున విలపిస్తున్నారు.

ఘనంగా విశ్వకర్మ ఉత్సవాలు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : వజ్రపుకొత్తూరు గ్రామంలో విశ్వకర్మ ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. కంచి కామాక్షి విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ విశ్వేశ్వర ఆలయ ప్రాంగణంలో విశ్వ కర్మ పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘ అధ్యక్షులు విశ్వేశ్వరరావు, గౌరవాధ్యక్షులు ధర్మారావు, కార్యదర్శి కేశవరావు, జగ్గారావు, చింతమని సంతోష్‌కుమార్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతాడ రాజులు మృతి

విశాలాంధ్ర-మందస: మండలం పితాతొలి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చింతాడ రాజులు అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈయన దివంగత మాజీ పీసీసీ అధ్యక్షులు మజ్జి తులసీదాస్ అనుచరుడు. ఈయన భౌతిక కాయానికి కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు శ్రద్ధాంజలి ఘటించారు. చింతాడ రాజులు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొర్ల హేమారావ్ చౌదరి, కొర్ల నాగేశ్వరరావు, మజ్జి బాబురావు, ఉప్పాడ రాజారావుతో పాటు పలాస నియోజకవర్గంలోని పలు గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పలాస-కాశీబుగ్గలో ఘనంగా విరాట్ విశ్వకర్మ ఉత్సవాలు

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో బుధవారం విరాట్ విశ్వకర్మ ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. పలాస ఆర్టిసి కాంప్లెక్స్ సమీపంలో విశ్వకర్మ శిల్పి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న పూజలను రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్ష కార్యదర్శులు రాయల మల్లేశ్వరరావు సింహాద్రి ప్రసాదరావు సంతోష్ కుమార్ మహరణ, సహాయ కార్యదర్శి లక్కోజు తిరుపతిరావు కోశాధికారి పొట్నూరు సదానంద ఆచారి గౌరవ అధ్యక్షులు బోరగాపు తులసీదాస్ ఆచారి ఎల్ రామారావు కొండపల్లి అర్జున్ కురుమోజు కృష్ణారావు నరేంద్ర మహరణ, మనోజ్ మహరణ తదితర కార్యవర్గ సభ్యులు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.మూడు రోజులు పాటు జరిగే ఉత్సవాలు శనివారం నాడు అన్న సమారాధన స్వామివారి నిమజ్జన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అదే విధంగా కాశీబుగ్గ చిన్న బ్రాహ్మణ వీధిలో శ్రీ కామాక్షి స్వర్ణ సంక్షేమ సంఘ కమిటీ ఆధ్వర్యంలో సంఘం కమిటీ హాలు నందు స్వర్ణకారులందరూ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.విశ్వకర్మను తమ ఆది దేవునిగా కులదైవంగా పేర్కొంటూ వేద మంత్రోచ్చారణల మధ్య అత్యంత ఘనంగా రంగ రంగ వైభవంగా పూజలు నిర్వహించారు. అలాగే పలాస రైల్వే స్టేషన్ వద్ద కూడా విశ్వకర్మ పూజలు అత్యంత ఘనంగా నిర్వహించారు.

స్వస్థ నారీ 'కార్యక్రమంలో 120 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-పలాస: మహిళలకు మెరుగైన వైద్య సేవలు, ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొత్తగా చేపట్టిన' స్వస్థ నారీ ... సశక్తి పరివార్ అభియాన్ (ఆరోగ్య వంతమైన మహిళ ... శక్తివంతమైన కుటుంబం) కార్యక్రమం తొలి రోజు బుధవారం మండలం టెక్కలి పట్నం సచివాలయం ఆవరణలో వెంకటాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి పి.దేవి ఆధ్వర్యంలో తన వైద్య బృందంతో మహి ళలకు, విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేశారు. ప్రధాని మోదీ పుట్టిన రోజు సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విశాఖపట్నంలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అక్టోబర్ 2వ తేదీ వరకు (గాంధీ జయంతి) కొనసాగుతుంది. తొలి రోజున టెక్కలిపట్నం నుంచి శ్రీకారం చుట్టారు. గురువారం వెంకటాపురంలో పీహెచ్‌సీలో నిర్వహిస్తారు. ఈ పీహెచ్‌సీ పరిధిలోని ఐదు ఆరోగ్య ఉప కేంద్రాల్లో వరు సగా నిర్వహిస్తామని, బంటుకొత్తూరు, లక్ష్మీపురం, బ్రాహ్మణతర్ల, అమలకుడియాలలో ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తామని వైద్యాధికారి దేవి తెలిపారు. ఈ శిబిరంలో బీపీ, సుగర్, క్యాన్సర్, రక్త హీనత, వ్యాక్సి నేషన్, క్యాన్సర్ కారకాలను పరీక్షించి అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశా మని, మిగిలిన ప్రాంతాల్లో జరిగిన శిబిరాలలో మహిళలు, విద్యార్థినిలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టెక్కలి పట్నంలో జరిగిన వైద్య శిబిరంలో 120 మందికి పరీక్షలు చేశామని తెలిపారు. సూపర్ వైజర్‌లు , ఆశావర్కర్లు, హెల్త్ అసిస్టెంట్స్, గ్రామ సర్పంచ్ ప్రతినిధి కృష్ణమూర్తి, గ్రామ కార్యదర్శి రవి తది తరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు

విశాలాంధ్ర-టెక్కలి: మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో ఎన్‌ఎస్‌ఎస్ మరియు రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి బృందం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ గోవిందమ్మ, డాక్టర్ బి. సునీత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ బి. సతీష్ కుమార్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారులు వి. ల్యూక్‌పాల్, డి. వాసు బాబు, కె. గొల్ల, రెడ్ రిబ్బన్ కోఆర్డినేటర్ సిహెచ్.రాంబాబు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వ కర్మ పూజలు..

విశాలాంధ్ర-హిరమండలం: బుధవారం మండలకేంద్రమైన హిర మండలం మేజర్ పంచాయతీ లోని పెద్ద కోరా డ జంక్షన్ శ్రీ శ్రీ శ్రీ పాత పట్నం నీలమణి దుర్గా అమ్మ వారి ఆలయం నుంచి బ్రాహ్మణవీధి వరకు విశ్వ కర్మ మూర్తిని భాజా భజంత్రిలతో ఊరేగించి స్వర్ణకారులు సం ఘం సభ్యులు ప్రతిష్టించారు. హిరమండలం మేజర్ పం చాయతీలోని బ్రాహ్మణ వీధిలో శ్రీ విశ్వకర్మ జయంతి సం దర్భంగా శ్రీ కామాక్షి స్వర్ణ కార సంఘం అధ్యక్షులు మల్లవరపు హరి. ఉపాధ్యక్షులు పోలాకి సురేష్, సెక్రటరీ ఎం ప్రసాద్ రావు జాయంట్ సెక్రటరీ పుల్లేటికుర్తి చక్రధర్. కోశాధికారి బండారు రాజు, గౌరవ అధ్యక్షులు పుల్లేటి కుర్తి వెంకట్ రమణవిశ్వ బ్రాహ్మణ లు విశ్వ కర్మ మూర్తి ని ఘనంగా పూజలు నిర్వహించుకున్నారు.

వ్యవసాయ సలహాలతో పంట దిగుబడులు

విశాలాంధ్ర-సోంపేట: ఈ మండలం తాళ్లభద్ర, మామిడిపల్లి గ్రామాల్లో బుధవారం వ్యవసాయ శాఖ అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు టి. భవానీ శంకరరావు, వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ సలహాలు, సూచనల మేరకు సాగు చేయడం ద్వారా మంచి దిగుబడులు సాధ్యమవుతాయని అన్నారు. అలాగే ఉద్యాన సహాయకురాలు టి.సోమేశ్వరి ఉద్యాన పంటల గూర్చి వివరించారు.

ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-తటెక్కలి: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలను బిజెపి మండల అధ్య క్షులు జర్జాన రాంజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సేవ పక్షోత్సవంలో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ వరకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. రోజుకి 16 గంటలు పని చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ ఆయురా రోగ్యాలుగా ఉండాలని బిజెపి నాయకులు కలిసి శ్రీశ్రీశ్రీ ఎండల మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ ప్రదేశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నడుపు లక్ష్మీనారాయణ, నియోజకవర్గం నాయకుడు అన్నెపు ఉమామహేశ్వరరావు, దూపాన రాజ కుమార్ రెడ్డి సంతబొమ్మాలి మండల అధ్యక్షులు జాయి జోగారావు, కోటబొమ్మల మండల అధ్యక్షులు మెట్ట తిరు మలరావు, మండల జనరల్ సెక్రెటరీలు నేతింటి రాజారావు, శాసన పూరి శ్రీను, ఉపాధ్యక్షులు పాటోజు నాగేంద్ర, ఒడిస బాబురావు(ఆర్మీ), పిట్ట రామ్మోహన్ రావు, దివాకర్ రావు, పాలిన మహేష్, చింతాడ చిన్నారావు, చింతాడ శ్రీను, మార్పు నాగు, బొడ్డ ఉమా బాబు పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పలాసలో మెగా రక్తదాన శిబిరం..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా బుధవారం పలాసలో ఉన్న ప్రాణదాత బ్లడ్ బ్యాంకు ద్వారా లక్ష్మీ షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో సిబ్బంది మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ ఎండీలు శ్రీను, స్వామి, రత్తయ్య లతోపాటు మేనేజర్లు శ్రీహ రి యాదవ్, స్వామి యాదవ్ సూపర్ వైజర్లు రక్తదానం చేశారు. కేవలం వాణిజ్యపరంగా కాకుండా సమాజ సేవలో తాము ముందు ఉంటామని ఈ సందర్భంగా రుజువు చేశారు.

హిరమండలం/పాతపట్నంలో...

బుధవారం పాతపట్నం నియోజకవర్గ కేంద్రము టీడీపీ కార్యాలయంలో, భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 74 వ జన్మదినం సందర్భంగా శాసనసభ్యులు, అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ సభ్యులు మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేసి,ప్రధాని మోడీ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఈ వేడుకలో తెలుగుదేశం పార్టీ నాయకులు, బీజేపీ స్థానిక నేతలు, జనసేన ప్రతినిధులు, ఎన్డీఏ కూటమి నాయకులు, పాల్గొన్నారు.

మెలియాపుట్టిలో...

రాష్ట్రీయ పోషన్ పథకం ద్వారా మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరిచి మరింత మెరుగైన వైద్య సేవలను అందించి వారి కుటుంబాలతో పాటు దేశాన్ని బలోపేతం చేయటమే లక్ష్యంగా స్వస్త్ నారి సశక్తి పరివార్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టడం జరిగిందని బిజెపి పార్టీ పాతపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ సలాన శరత్ కుమార్ అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా స్వస్త్ నారి సశక్తి పరివార్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం బుధవారం నాడు దేశవ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందని తెలియజేస్తూనే మెలియాపుట్టి మండలంలో గల కోసమాల గ్రామంలో స్వస్థనారి స్వసక్తి పరివార్ అభియాన్ మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా స్త్రీ ఔన్నత్యానికి మరియు ఆరోగ్యానికి సంబం ధించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బిజెపి నాయకులు వనజంగి రమేష్, దుక్క శ్రీకాంత్ రెడ్డి, మురళి, నక్క వెంకటరమణ, హేమంత్, కత్తిరి ధర్మారావు, సోనాపురం సుబ్బారావు మాస్టారు, సిరిపురం లక్ష్మీనారాయణ, పాపారావు, భోగేశ్వరరావు, రాజన్న, అప్పారావు, సోమేశ్, మెలియాపుట్టి పీహెచ్సీ వైద్యురాలు డాక్టర్ గ్రీష్మ, వైద్య సిబ్బంది, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పలాసలో విద్యార్థులకు బట్టలు పంపిణీ...

దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బుధవారం పలాస నియోజకవర్గం బిజెపి కన్వీనర్ శ్రీ యోగి రామనంద స్వామి విద్యార్థులకు బట్టలు, మహిళలకు చీరలు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధి కోసం ప్రధాన మోడీ ఎంతో కృషి చేస్తున్నారని ఆయన దేశ సేవ కోసం మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. బిజెపితోనే దేశాభివృద్ధి ఆధారపడి ఉందని అన్నారు. మోడీ జన్మదినం సందర్భంగా ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు సేవా పక్వాడ్ కార్యక్రమాలలో బాగంగా ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ బంకేశ్వరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించి శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలాస నియోజక వర్గ కన్వీనర్ రామానంద స్వామి, పలాస అర్బన్ మండలం బీజేపీ అధ్యక్షులు పొట్నూరు తారకేశ్వర రావు, బిజెపి సీనియర్ నాయకులు కంచరాన భుజంగరావు (బుజ్జీ), మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్తు రామారావు, టిక్కర మాధవరావు, మెట్ట రామారావు,హనుమంతు రామారావు తదితరులు పాల్గొన్నారు.

పోలాకిలో..

ప్రధానమంత్రి శ్రీనరేంద్ర మోడీ గారిచే ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబడిన స్వస్థనారి శశాక్త్ పరివర్ అభి యాన్ కార్యక్రమం బుధవారం డోల గ్రామంలో పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్ విస్తరణాధికారి డాక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ ఆరోగ్యం ప్రధాన అంశాలుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగ న్వాడి పోషణ మాస మహోత్సవాలు అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ ఉదయ్ భాస్కర్ మంగం శేఖర్ బాబు, రామకృష్ణ ద్రాక్షాయని రమాదేవి అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

రణస్థలంలో...

ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వర రావు(ఎన్ఈఆర్) ఆధ్వర్యంలో, భారతీయ జనతా పార్టీ సేవా పక్షోత్సవాల లో భాగంగా మొదటి రోజు ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర దాస్ మోడీ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు బిజెపి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షు లు సిరిపురం తేజేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్ఈఆర్ మాట్లాడుతూ భారతదేశాన్ని విశ్వగురుగా తీర్చిది ద్దుతున్న ప్రధానమంత్రి మోడీని ఆదర్శంగా తీసుకొని ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తునట్లు పేర్కొన్నారు. వేడుకలలో భాగంగా విశ్వకర్మ జయంతి కూడా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరం లో ఇండియన్ రెడ్ క్రాస్, రిమ్స్ బ్లడ్ బ్యాంక్, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్, జెమ్స్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ పాల్గొని రక్తదాతల నుండి 116 యూనిట్లు సేకరించారు. ఈ సందర్భంగా రక్తదాతలకు ఎమ్మెల్యే ఎన్ఈ ఆర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం, మెడల్ ను రక్తదాతలకు బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలం, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు శివ్వాన ఉమా మహేశ్వరీ, జిల్లా ఇన్‌చార్జ్ విజయానంద్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రజని ఎన్ఈఆర్, డీసీఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్, చౌదరి బాబ్జి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లు అట్టాడ రవిబాబ్జి, అన్నెపు భువనేశ్వరరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి సూరపు నాయుడు, ముప్పిడి సురేష్, కుమారాపు రవికుమార్, బెందు మల్లేశ్వరరావు,పైల విష్ణుమూర్తి, లూకలాపు అప్పలనాయుడు, సనపల రామారావు, అనంత్ మహంతి, వజ్జపర్తి రఘురామ్, సంపత రావు నాగేశ్వరరావు, జీరు రామారావు, డీజీఎం ఆనందరావు, బాలబొమ్మ వెంకటేశ్వరరావు, పిసిని జగన్నాథం నాయుడు, గాలి రెడ్డి, పిన్నింటి భానోజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సోంపేటలో.....

సోంపేట పట్టణంలో బిజెపి జిల్లా కార్యదర్శి బీన వంశీ ఆధ్వర్యం లో బుధవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలోకనాధీశ్వరస్వామి ఆలయంలో శివలింగానికి 108 కొబ్బరి కాయలతో మోడీ పేరున అభిషేకాలు నిర్వహించారు. శ్రీశయన వీధిలో రాగోలు జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 240 మందికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెరుకోటి విజయ్‌కుమార్, పూనా పాండురంగ, కొం చాడ రవిప్రసాద్, టి.కృష్ణారావు, వి.ప్రసాద్, సోమేష్, పి.శేఖర్, టీడీపీ నేతలు సూరాడ చంద్రమోహన్, మద్దు కుమార్, మద్దిల నాగేశ్వరరావు, చిత్రాడ శేఖర్, బీన ఆనంద్, మద్దు రాజారావు, బీన ఈశ్వరరావు, రెల్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రమణ పూజలు

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం జగతి గ్రామ దేవత శ్రీ మర్ల పోలమ్మ అమ్మవారి ఆలయంలో బుధవారం కన్య సంక్రమణ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారికి కుంకుమ పూజలు, అభిషేకం చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి మహిళలు, గ్రామస్తులు పాల్గొని అమ్మవారికి పూజలు చేసి అన్న ప్రసాదం స్వీకరించారు.

జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం ఇద్దివానిపాలెం గ్రామంలో జనసేన మండల నాయకులు బైపల్లి దానయ్య మాస్టర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయం గ్రామ జనసైనికులు సమక్షంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోల్ల రాజేష్ చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి కార్యాలయం ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల మత్స్యకార గ్రామంలో జనసేన పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయడం చాలా శుభ పరిణయం అని అన్నారు. ప్రజలకి అందుబాటులో జనసేన కార్యాలయం ఉండాలని బైపల్లి దాలయ్య, గ్రామ జన సైనికులు ఆలోచనతో అభినందనీయమని, ఈ జనసేన పార్టీ కార్యాలయంలో ప్రజలందరూ సేవలు వినియోగించుకోవాలని గ్రామ పంచాయతీ ప్రజలకు పిలుపునిచ్చారు. జనసైనికులు ఏర్పాటుచేసిన జనసేన పార్టీ కార్యాలయం పదిమందికి ఆదర్శంగా ఉండాలని కొనియాడారు. అలాగే గ్రామ జనసైనికులకు, బైపల్లి దాలయ్య మాస్టర్‌కు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ నాయకులు కదంబాల ప్రశాంత్, జనసైనికులు పాల్గొన్నారు.

కశింవలసలో ఆక్రమణలు తొలగింపు

విశాలాంధ్ర -ఆమదాలవలన: ఆమదాలవలస పురపాలక సంఘం పరిధి కశింవలస సర్వే నంబర్ 88/10 గల ప్రభుత్వ భూమిలో ఉన్న ఆక్రమిత భాగాన్ని మున్సిపల్ అధికారులు పోలీస్ రెవెన్యూ టౌన్ ప్లానింగ్ యంత్రాంగం ఆధ్వర్యంలో బుధవారం తొలగించారు. నీలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి కేటాయించిన 24సెంట్లు భూ మిలో కొంత భాగాన్ని లింగు బేరి తులసీదాస్ తది తరులు ఆక్రమించు ఉన్నారని సాధు సుందరరావు గ్రామ స్తు లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మున్సిపల్ కమిషనర్ తమ్మినేని రవి సీఐ పైడపు నాయుడు ఎస్సై శరీకాకులం రెవిన్యూ సి బ్బంది ఆధ్వర్యంలో బుధవారం పరిశీలించి ఆక్రమించుకున్న భాగాన్ని తొలగించారు. ఆక్రమణ జరిగినందున వచ్చిన ఫిర్యాదు పై ఆమదా లవలస పురపాలక సంఘ కమీషనర్, టౌన్ ప్లానింగ్ విభాగం, శ్రీకాకులం రెవిన్యూ సిబ్బంది మరియు శ్రీకాకులం రూరల్ పోలీస్ శాఖ వారిచే సంయుక్తముగా సదరు ఆక్రమణలను తొలగించినట్లు కమిషనర్ తెలిపారు.

రహదారులకు అధిక ప్రాధాన్యత : టిడిపి మండల అధ్యక్షుడు

విశాలాంధ్ర-కవిటి: మారుమూల గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధా న్యత కల్పిస్తుందని టిడిపి మండల అధ్యక్షుడు పొందల కృష్ణారావు అన్నారు. ఈ మేరకు బుధవారం శిల గాం పం చాయతీ పూడి వీధిలో ఎంఎస్ఆర్ఈజీఎస్ నిధుల నుండి రూ. 15లక్షలతో సీసీ రోడ్డుకు శంకు స్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభు త్వం తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మణి చంద్రప్రకాష్,పిఎసిఎస్ అధ్యక్షు లు బాస్ దేవ్ ప్రధాన్,కాలింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ చిన బాబు,మాజీ జెడ్పిటిసి రమేష్, జెడ్ఆర్యుసిసి సభ్యులు శ్రీనివాసరౌలో, స్టేట్ యూత్ కోఆర్డినేటర్ సంతోష్ కుమార్ పట్నాయక్, బాసుదేవ్ రౌళో, భీమా రావు రౌళో, బీసీ సెల్ ప్రెసిడెంట్ రమేష్, వజ్జ రంగారావు, లక్ష్మి, కూటమి నాయకులు, గ్రామస్తులు

ప్రభుత్వ స్థలం... కబ్జాయత్నం!!

-రెండు కోట్ల విలువైన 70 సెంట్లు ప్రభుత్వ భూమి
కొజ్జిరియా సమీపంలో జాతీయ రహదారి పక్కనే
మీడియా రంగ ప్రవేశంతో కదిలిన యంత్రాంగం

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి: వేలు కాదు, లక్షలు కాదు కోటి రూపాయలకు పైగా విలువ చేసే 70 సెంట్లు ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు కొందరు పెద్దలు ప్రయత్నించారు. ప్రభుత్వ భూమికి ఆనుకుని ఇరువైపులా ఉన్న సుమారు 6 ఎకరాల ప్రైవేట్ భూమిని జెసిబి యంత్రాలతో చదును చేసి ఆ రెండింటి నడుమ రెవెన్యూ రికార్డులలో ప్రభుత్వ గోర్జిగా పేర్కొనబడిన 70 సెంట్ల స్థలాన్ని కూడా ఏకంగా చదును చేసి దర్జాగా కలిపేసుకున్నారు. కంచిలి మండలం పెద్దకొజ్జిరియా సమీపంలో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఈ విలువైన ప్రభుత్వ భూమి గూర్చి ఎవరికి పెద్దగా తెలియకపోయినప్పటికి తెలిసిన కొద్దిమంది మాత్రం ఈ కబ్జా కుట్రను పసిగట్టారు. తద్వారా సమాచారం అందుకున్న స్థానిక మీడియా పెద్దకొజ్జిరియా వద్దకు వెళ్లి పరిశీలించేసరికి అటు ప్రైవేట్ భూమి, ఇటు ప్రభుత్వ భూమి ఏకమొత్తంగా చదును చేసి ఉంచడం గమనార్హం. దానికి తోడు చదును చేసిన ఈమొత్తం భూమిలో కొంత మంది పేర్లుతో బోర్డు కూడా పాతిపెట్టి ఈ భూమి తమకు చెందినదే అంటూ ఆంగ్లంలో రాసి పెట్టడం గమనార్హం. మీడియా ప్రతినిధులు కంచిలి తహశీల్దార్ రమేష్‌కుమార్ వద్ద ప్రస్తావించగా వెంటనే సిబ్బందిని అప్రమత్తం చేశారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రౌళో, వీఆర్వో అజయ్, మండల సర్వేయర్లు కలిసి భూమి చదును చేసిన ప్రాంతానికి వెళ్లి పరిశీలించగా ఆ మొత్తం భూమిలోనే ప్రభుత్వ భూమిని కలిపేసుకున్నట్లు గమనించారు. సదరు వ్యక్తులను పిలిచి దీని విషయమై మాట్లాడగా ప్రభుత్వ భూమి ఇక్కడ కాదని మరో చోట ఉందని తిరిగి రెవెన్యూ సిబ్బందితోనే వాగ్వాదానికి దిగడం విచిత్రం. రెవెన్యూ మ్యాప్‌ను ఇతరత్రా డాక్యుమెంట్లును పరిశీలించి స్వయంగా చూపించడంతో సరేనంటూ చల్లబడ్డారు. పెద్దకొజ్జిరియా గ్రామ సమీపంలో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న భూములకు విపరీతమైన ధర పలుకుతుంది. సెంటు భూమి కనీసం రెండు లక్షల రూపాయలు పలుకుతుందంటే అతిశయోక్తి కాదు. అలా చూసుకుంటే రహదారికి ఆనించి ఉన్న ప్రభుత్వ స్థలం 70 సెంట్లు కోటి 40లక్షల రూపాయలు అవుతుందని పలువురు అంచనా వేస్తున్నారు. ఇంత విలువైన భూమిని చెప్పాపెట్టకుండా సరిహద్దులు పరిశీలించకుండా ఏకకాలంలో రెండు జెసిబి యంత్రాలతో అందులో ఉన్న విలువైన చెట్లను కూడా తొలగించి పక్కనున్న ప్రైవేట్ భూమిలో కలిపేసుకోవడం స్థానికులను ఆందోళన కలిగిస్తోంది. దీనిపై రెవెన్యూ యంత్రాంగం ఇప్పటి వరకు పట్టించుకోకపోవడం, ఇంత విలువైన భూమిని కనీస రక్షణ లేకుండా విడిచిపెట్టడం వలన కబ్జాలకు దారి తీస్తున్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఇటువంటి విలువైన స్థలాలను కనీసం గ్రామస్థాయి రెవెన్యూ, సర్వే అధికారులు దృష్టి సారించకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శలు వినిపిస్తున్నాయి.

వెంటనే హద్దులు నిర్ణయిస్తాం: తహశీల్దార్ రమేష్

ఈ విషయమై కంచిలి తహశీల్దార్ రమేష్‌కుమార్ వద్ద విశాలాంధ్ర వివరణ కోరగా ప్రభుత్వ భూముల జోలికి ఎవరొచ్చినా కఠినచర్యలు తప్పవని అన్నారు. పెద్దకొజ్జిరియా వద్ద ప్రైవేటు వ్యక్తులు చదును చేయడం పేరుతో ప్రభుత్వ భూమిని కలిపేసుకున్న విషయం వాస్తవమేనని అన్నారు. సర్వే నెంబర్ 237-12బి, 241-2ఎ లలో ఉన్న 70 సెంట్లు భూమికి సంబంధించి గురువారం సిబ్బందిని పంపించి సరిహద్దులు మార్కింగ్ వేయిస్తామని అన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణా టీకాలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ఈనెల 15వ తేదీ నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని టెక్కలి పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ చందక నరసిం హ లు తెలిపారు. బుధవారం కోటబొమ్మాళి మండలం లోని చౌదరి కొత్తూరు గ్రామంలో జరిగిన టీకాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పశువైద్యాధి కారి డా.లఖినేని కిరణ్ కుమార్, తిలారు పశువైద్యాధికారి డాక్టర్ మెండ ప్రజ్ఞ చైతన్య ఆధ్వ ర్యంలో బుధవారం చౌదరి కొత్తూరు, హరిశ్చంద్ర పురం, దంత, వెంకన్నపేట, బడ్డిపేట, చలమయ్య పేట తదితర గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ సిబ్బంది లక్ష్మీనరసమ్మ, రమణమూర్తి, సత్యం, వెంకట రమణ,లక్ష్మీ పాల్గొని పశువులకు టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. బుధవారం ఉచితంగా 562 పశువులలో టీకాలు వేయడం జరిగిందన్నారు.

అంగన్వాడి పోషణ మహోత్సవాలు

విశాలాంధ్ర - పోలాకి : అంగన్వాడి చిన్నారులకు పోషణ మహొత్సవాలు నిర్వహిస్తున్నట్లు శిశు సంక్షేమ ప్రాజెక్ట్ అధికారి శోభారాణి తెలిపారు. బుధవారం పోలాకి పరిధిలో నరసాపురం అంగన్వాడి సెంటర్‌లో పోషణ మాస మహొత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 17 వ తేదీ నుండి అక్టోబర్ 16 వ తేదీ వరకు పోషణ మహొత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. అంగన్వాడి చిన్నారులు పోషణ్ పై పలు అంశాలను చర్చించారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి, డి సరోజిని, ఐ పద్మావతి, భాగ్యలక్ష్మి, వై హేమలత, సావిత్రి, పుష్ప, దుర్గా, పద్మ తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస మండలం గాజుల కొల్లివలస సబ్ స్టేషన్ పరిధిలో గల వివిధ గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్ పైడి యోగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ డి ఎస్ ఎస్ వర్క్స్ ద్వారా నూతన ఫీడర్ల ఏర్పాటు, చెట్ల కొమ్మలు తొలగించటకు, విద్యుత్ లైన్ల నిర్వహణ కొరకు శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. దీనివలన గాజుల కొల్లివలస, చిన్న జొన్నవలస, మునగవలస, అక్కుల పేట, రామచంద్రపురం,పొన్నాం పేట చిట్టి వలస, సైలాడ, ధన్నాన పేట, తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. ఈ అంత రాయాన్ని విద్యుత్ వినియోగదారులు గ్రహించాలని సూచించారు.

రాజ్య భాషపై పట్టు సాధించాలి

విశాలాంధ్ర-కవిటి: ప్రతీ విద్యార్థి రాజ్య భాష అయిన హిందీపై పట్టు సాధించాలని హెచ్ఎం వీరభద్రరావు అన్నారు. హిందీదివాస్ వారోత్సవాల్లో భాగంగా బి. గొన పపుట్టుగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత హిందీ శ్లోకాలు, ఉపన్యాసాలు నిర్వహించారు. అనంతరం హిందీ ఉపాధ్యాయులు డిక్కల వెంకటరమణను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పొందూరు ఎంపీడీవోగా వాసుదేవరావు

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పరిపాలనాధికారిగా విధులు నిర్వహించిన ఎస్ వాసు దేవరావు పదోన్నతి పై పొందూరు ఎంపీడీవో గా బుధవారం బాధ్యతలు చేపట్టారు. పంచాయతీరాజ్ కమిషనర్ నుంచి పదోన్నతి కల్పిస్తూ ఆదేశాలు జిల్లా పరిషత్తుకు అందాయి. అక్కడి నుండి వాసుదేవ రావుకు పొందూరు ఎంపిడిఓ గా బాధ్యతలు స్వీకరించాలని ఉత్తర్వులు అందటంతో బుధ వారం మండల పరిషత్ సిబ్బంది ద్వారా బాధ్యతలు స్వీక రించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వాసుదేవరావుకు మండల పరిషత్ సిబ్బంది సచివాలయ సిబ్బంది అభినం దనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు విధులు నిర్వహిస్తానని అన్నారు.

ప్రజలను చైతన్యపరిచేది కళాకారులు

విశాలాంధ్ర-కవిటి: సీనియర్ కళాకారుడు లోకనాథం తన ప్రదర్శనలతో విద్యార్థులతో పాటు ప్రజలకు చైతన్యపరచి, చెడు వ్యసనాలకు బానిస కాకుండా ప్రజలకు అవగాహన కలిగిస్తున్నారని ఇంచార్జ్ హెచ్ఎం అప్పల నరసమ్మ, ప్రైమరీ పాఠశాల హెచ్ఎం బల్లెడ లక్ష్మణరావు అన్నారు. ఈ మేరకు బుధవారం ఇద్దివానిపాలేం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ కళాకారుడు బాలిక లోకనాథం ప్రదర్శించిన విద్యార్థి మేలుకో ఏకపాత్రాభినయం వీక్షకులకు ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం కళాకారుడు బాలిక లోకనాథం, వాయిద్య సహకారం డోలక్ బి రాజేష్ లకు శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి : మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నానని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధి 30వ వార్డులో 23లక్షల రూపాయలు నిధులతో నిర్మాణం చేపడుతున్న రోడ్లు, కాలువ పనులకు ఎ.పి. టి.పి.సి చైర్మన్ వజ్జ బాబూరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బల్ల గిరిబాబు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని, సాధారణ నిధులతో పాటు 15వ ఆర్థిక సంఘం నిధులతో మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో పార్టీలకు అతీతంగా అభివద్ధి వనులు చేపట్టడం జరిగిందన్నారు. కొన్ని వార్డులలో పనులకు కాంట్రాక్టర్ల ముందుకు రాకపోవడంతో పనులు జరగలేదని, ఆయా కాంట్రాక్టర్లుతో చర్చించి అన్ని వార్డులలో అభివద్ధి పనులు శరవేగంగా జరిగే విదంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు బడ్డ నాగరాజు టిడిపి నాయకులు లొడగల కామేశ్వరరావు యాదవ్, గురిటి సూర్యనారాయణ, డొక్కరి శంకర్, టంకాల రవిశంకర్ గుప్తా, పైల చక్రధర్, గాలి క్రిష్ణారావు, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

యండ నారాయణరావుని పరామర్శించిన చింతాడ రవికుమార్.

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: సరుబుజ్జిలి మండలంలోని కూన జమ్మన్నపేట గ్రామానికి చెందిన యండ నారాయణరావుని ఆమదాలవలస నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త చింతాడ రవికుమార్ పరామర్శించి, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు బేవర మల్లేశ్వర రావు, స్థానిక సర్పంచ్ ప్రతినిధి బెండి అప్పలనాయుడు, పలువురు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

39వ సారి రక్తదానం చేసిన డీసీఎంఎస్ చైర్మన్ అవినాష్

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ప్రధాని నరేంద్రమోదీ పుట్టిన రోజు సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్ బుధవారం రక్తదానం చేశారు. ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ఆధ్వర్యంలో నడుకుదిటివాని పాలెంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో అవినాష్ రక్తదానం చేశారు. ఇప్పటి వరకు ఈయన 39 సార్లు రక్తదానం చేయడం విశేషం. ప్రతి సందర్భంలో కూడా రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలుస్తున్న అవినాష్ చొరవను పలువురు అభినందించారు.

మాజీ సీఎంను కలిసిన జిల్లా పరిషత్ చైర్పర్సన్, మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర -కవిటి: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని విజయవాడలో గల తాడేపల్లిలోని వైసపి పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జిల్లా పరిషత్ చైర్పర్సన్, ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయక సమన్వయకర్త పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించారు.

జిల్లాస్థాయి పోటీలలో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-టెక్కలి: వారధి ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఎస్సే రైటింగ్ డిబేటింగ్ పోటీలలో మండలానికి చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల సీతాపురం పాఠశాలకు చెందిన విద్యార్థులు చూపారు. శ్రీకాకుళం బాయ్స్ హై స్కూల్లో నిర్వహించిన ఈ పోటీలలో ఎస్సె రేటింగ్ ప్రథమ స్థానంలో ఉదయశ్రీ సిరిజ, భరత్ బృందం నిలిచారని, డిబేటింగ్ పోటీలో నికిత, లిఖిత్, జనతేజ బృందం తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నట్లు బుధవా రం పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు టి పద్మావతి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, గైడ్ చేసిన ఉపాధ్యాయులకు కే గోపాలకృష్ణ ఉపాధ్యాయుల సిబ్బంది అభినందనలు తెలిపారు.

ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి : జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ప్లాస్టిక్ రహిత జిల్లాగా మారే దిశగా శ్రీకాకుళం జిల్లా ముందుండాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ ఆధ్వర్యంలో "మన ఊరు - మన బాధ్యత" అనే నినాదంతో మున్సిపల్ కార్యాలయం నుండి సూర్యమహాల్ కూడలి వరకు స్వచ్ఛతాహి సేవ ఉత్సవ్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లా డుతూ, ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం (సెప్టెంబర్ 17) నుండి గాంధీ జయంతి (అక్టోబర్ 2) వరకు స్వచ్ఛత ఉత్సవాలు కొనసాగుతాయని, ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు జూట్ సంచులు, గుడ్డ సంచులు పంపిణీ చేశారు. తాజాగా జిల్లా ఎన్విరాన్మెంట్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన లయన్ పొన్నాడ రవికుమార్‌ను జాయింట్ కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులు అభినందించారు. మొక్కలు నాటడం, వాటి సంరక్షణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ సుదీర్ కుమార్, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు, యువత పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని అన్నారు. వర్సిటీలో ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా బుధవారం జిల్లా రెడ్ క్రాస్ సంస్థ, సర్వజనాసుపత్రి వైద్యశాల రక్తనిధి కేంద్రం, వర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో రక్తదాన అమృత మహోత్సవ్-2 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 60 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య, ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎస్.ఉదయ భాస్కర్, డాక్టర్ ఎం. అనూరాధ, డాక్టర్ సీహెచ్. రాజశేఖరరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.వనజ, రెడ్ క్రాస్ ప్రతినిధులు పెంకి చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

హిటాచి సంస్థ ప్రోత్సాహకానికి బీఆర్ఏయూ విద్యార్థినుల ఎంపిక

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: సాంకేతిక విద్యను చదువుతున్న విద్యార్థినులకు హిటాచి సంస్థ సహకారంతో శిక్షణ ఫౌండేషన్ సంస్థ అందించే ప్రోత్సాహాలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ విద్యార్థినులు ఎంపికయ్యారు. ఇటీవల శిక్షణా ఫౌండేషన్ వర్సిటీలో ఇంజనీరింగ్ విద్యార్థిను లను ఇంటర్వ్యూ నిర్వహించి ఈఈఈ బ్రాంచ్‌కు చెందిన ఆరుగురుని ఎంపిక చేశారు. వీరికి ల్యాప్టాప్ పాటు కిట్‌బ్యాగులను అందజేశారు. ఈ విద్యార్థినులను వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని, వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్. రాజశేఖరరావు, బీసీడీఈ సమన్వయకర్త బి. అజయ్‌కుమార్, ఈఈఈ సవ న్వయకర్త డాక్టర్ టి. భవాని తదితరులు అభినందించారు.

జి.సి.సి. సమావేశంలో పాల్గొన్న ఆచార్య సుజాత

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: కాన్ఫిడెరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సి.ఐ.ఐ.) ఆధ్వర్యంలో విశాఖ వేదికగా జరిగిన రెండు రోజుల గ్లోబల్ కెపబులిటీ సెంటర్స్ (జి.సి.సి.) సమావేశంలో డా. బీఆర్ అంబేద్కర్ విశ్వవి ద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య పి. సుజాత, వర్సిటీ తరుపున పాల్గొన్నారు. ముగింపు ఉపన్యాసం చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఏపీ అభి వృద్ధిలో భాగ స్వామ్యం కావాలని సి.ఐ.ఐ. ప్రతినిధులను కోరినట్లు తెలియజేశారు. ఇదే సమావేశంలో సి.ఎం.తో కాసేపు ముచ్చటించి వర్సిటీ అభివృధికి సహకరించాలని ఆచార్య సుజాత కోరారు.

రణస్థలం లో విశ్వకర్మ జయంతి

విశాలాంధ్ర-రణస్థలం: మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతి వేడుకను బుధవారం ఘనంగా నిర్వహించి విశ్వకర్మ చిత్రపటానికి పూల మాల వేసి పూజలు చేసారు. వైఎస్ఆర్ పార్టీ ఎచ్చెర్ల నియోజకవర్గం చేతి వృత్తుల అధ్యక్షులు టేకు లక్ష్మణరావు (బ్రహ్మాజీ) మాట్లాడుతూ దేవతల రూపాలను ప్రజలకు తెలిపిన వ్యక్తి విశ్వకర్మ అని, ఆయన జీవిత చరిత్ర భవిష్యత్ తరాలకు తెలియాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు బంగారు రాజు, లక్ష్మణరావు, సాంబశివరావు, గోవిందు, సాంబమూర్తి, త్రినాధ రావు, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీల్లో తప్పు చేస్తే క్షమించేది లేదు : డ్వామా పీడీ

విశాలాంధ్ర-సారవకోట: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా గ్రామీణ ప్రాంత ప్రజల కోసం ఏర్పాటు చేస్తున్న స్వయం ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి అవకతవకలు జరిగితే క్షమించేది లేదని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలో సారవకోట ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో బుధవారం జరిగిన సామాజిక తనిఖీలు ప్రజావేదిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చాలా ప్రాంతాల్లో టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ డిస్టెన్స్ అనేక పొరపాట్లు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయని దీనిపై ఎటువంటి క్షమాపణ లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో 35 పంచాయతీలతోపాటు ఉపాధి హామీ పథకం విజిలెన్స్ అధికారి బిలవరాజు, హిరమండలం ఏపీ డి పంచాది రాధ, నరసన్నపేట ఏపీ డి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

11కిలోల గంజాయితో ఇద్దరి అరెస్ట్

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ఒడిశాలో గంజాయి కొనుగోలు చేసి తమిళనాడుకు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకున్న పోలీసులు వారి నుండి 11కిలోల గంజాయితో పాటు ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసారు. పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎం. చిన్నంనాయుడు తెలిపిన వివరాల మేరకు తమిళనాడుకు చెందిన ముత్తుకుమార్‌కు గంజాయి అవసరమవ్వడంతో కిపిల్‌దేవ్ మరియప్పన్ సహాయంతో ఒడిశా వెళ్ళి, మాణిక్‌సబర్ అనే వ్యక్తివద్ద గంజాయికొనుగోలుచేసి తిరుగు ప్రయాణానికి ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌కు చేరుకునే సమయంలో పోలీసులు గమనించి అదుపులోనికి తీసుకున్నారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : కేంద్ర ప్రభుత్వ నిర్దేశాలతో మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్థానిక ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు సూపరింటెండెంట్ పి. దేవేంద్ర తెలిపారు. స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పేరుతో నిర్వహించే కార్యక్రమంలో భాగంగా మహిళలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా ఔషదాలు అందివ్వడం జరుగుతుందని తెలిపారు.

ఐదు గ్రామాలను దత్తత తీసుకున్న తొగరాం డిగ్రీ కళాశాల

విశాలాంధ్ర-ఆమదాలవలస: మహాత్మా గాంధీ కలలు కన్న పల్లెలు దేశానికి పట్టుకొమ్మ అనే నానుడి తో గ్రామీణ అభివృద్ధి కై కేంద్ర ప్రభుత్వ పథకం ఉన్న త భారత్ అభియాన్ కింద తొగరాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల 5 గ్రామాలను దత్తత తీసుకొని గ్రామీణ అభివృద్ధిలో భాగస్వా మ్యం కావడం అభినందనీ యమని ఉన్నత భారత్ అభియాన్ ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రాంతీయ సమన్వయకర్త డాక్టర్ బి. పావని పేర్కొన్నారు. బుధవారం కళాశాలలో ఉన్న త భారత్ అభియాన్ పథకం పై జరిగిన అవగాహన కార్య క్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ పావని మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యా వైద్యం, పర్యావరణం, హస్తకళలు మొదలగు అంశాలలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు ప్రత్యక్షంగా పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో బి శ్రీనివా సరావు, ఆర్ చంద్రశేఖ, పి సీతారామ్, వి అచ్యుత రావు, ఎం హారిక, టి శ్రీనివాస్, పి శ్రీనివాస్, వై రమణ మూర్తి, బి. రవిబాబు, చంద్రశేఖర్, తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: వాస్తు శాస్త్రం, శిల్పకళలకు అధిపతి అయిన విశ్వకర్మ భారతీయ సంస్కృతిలో కళలు, చేతివృత్తులు, నిర్మాణాలకు ఆదిగురువని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి శుభ సందర్భంలో ఆయుధాలు, పనిముట్లతో పాటు యంత్రాలకు కూడా పూజలు చేసే సంప్రదాయం ఉందన్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న జరుపుకునే ఈ పండుగను ముఖ్యంగా శిల్పులు, వడ్రంగులు, కమ్మర్లు, స్వర్ణకారులు వంటి చేతివృత్తుల వారు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని వివరించారు. పిల్లలకు విశ్వకర్మ ప్రాముఖ్యతను తెలియజేయడం మన బాధ్యత అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ సృష్టికర్త బ్రహ్మకు సమానంగా దేవశిల్పి విశ్వకర్మ స్థానం పొందారని కొనియాడారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘ సభ్యులు జి. గణపతి ఆచారి, యం. హరినాధరావు, సింహాద్రి ధనుంజయరావు, పి. రమణమూర్తి, పి. పార్వతీశం, డి. వెంకటరావు, పి. వెంకటరమణలు విశ్వకర్మ ప్రాముఖ్యతను వివరిస్తూ తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి యం. వెంకటేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, బిసి సంక్షేమ అధికారి అనురాధ, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-కవిటి: విద్యార్థులు మదక ద్రవ్యాలు, గంజాయ్, ఖైనీ,గుట్కాకు దూరంగా ఉండాలని ఇచ్ఛాపురం క్రైమ్ ఈగల్ కానిస్టేబుల్ సంతోష్ అన్నారు.ఈ మేరకు బుధవారం ఆయన కవిటి మండలం ఇద్దివానిపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాలు - నష్టాపై అవగాహన కల్పించారు. వాటితో జరిగే నష్టాలను విద్యార్థులకు వివరించి వాటిపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థి పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో...

కవిటి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఈగల్ క్లబ్, కళాశాల యూనిట్, స్థానిక పోలీస్ యూనిట్ల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇచ్ఛాపురం క్రైమ్ ఈగల్ కానిస్టేబుల్ సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థుల కుటుంబాలలో మాదకద్రవ్యాలకు బానిసలైన తల్లిదండ్రులను వాటి నుండి విముక్తికి ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు పొండవ చంద్రశేఖర్, కళాశాల అధ్యాపకులు జి.విష్ణుమూర్తి, పి.హరి, కే.ఉగాది నాయుడు, డి. అనసూయ, బి.శ్రీనుబాబు, జే.పాపా రావు, కే.కరుణశ్రీ, ఎల్.ఆనంద్, డి.రమేష్, బి. అంజన, జనార్దనరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు విధ్యార్థులు బానిసలు కాకూడదు

విశాలాంధ్ర-నరసన్నపేట: మత్తు పదార్థాలకు విధ్యార్థులు బానిసలు కాకూడదని స్థానిక ఎస్.ఐ-2, ఎస్.పి. శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మత్తు పదార్థాలు వినియోగం-దాని దుష్ప్రభావాలు అనే అంశంపై సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎస్.ఐ-2, శంకర రావు విధ్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మత్తు పదార్థాలైన గంజాయి, కొకైన్, బ్రౌన్ షుగర్ మొదలైన పదార్థాలకు విధ్యార్థులు దూరంగా ఉండాలని, తమ బంగారు భవిష్యత్తును పోరాటం ద్వారా సక్రమమైన మార్గంలో నిర్మించుకొని, కన్నవారి కలలు సాకారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, డా.జి.రవికుమార్, అన్నాజీరావు, త్రినాధరావు, పవిత్ర, ఢిల్లేశ్వరరావు, స్త్రీసాధికారత సంస్థ, ఎన్ఎస్ఎస్, రెడ్ రిబ్బన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా కళింగ కోమట్ల సంఘం సెక్రటరీగా జామి వెంకటరావు

విశాలాంధ్ర-నరసన్నపేట: పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి, టిడిపి సీనియర్ నాయకుడు, జామి వెంకటరావు జిల్లా కళింగ కొమట్ల సంఘానికి సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పట్టణ కళింగ కోమట్ల సంఘం ప్రతినిధులు బుధవారం వెంకటరావుకు ఘనంగా దుశ్శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు, వూణ్ణ వేంకటేశ్వరరావు, వైశ్యరాజు కేశవరాజు, పట్నాన నాగేశ్వరరావు, వూణ్ణ రంగనాథ్, పొట్నూరు రమేష్, బోయిన బాలకృష్ణ, పొట్నూరు పృథ్వీ, బుజ్జి, నాగరాజు పాల్గొన్నారు.

అనువంశిక స్థలములో అధికారులు విధ్వంసం చేశారు బాధితుల ఆరోపణ :

విశాలాంధ్ర-ఆమదాలవలస: మున్సిపాలిటీ పరిధి కశింవలస గ్రామంలో 88/10 లో మా తాతల నాటి అనువంశిక స్థలములో ఉన్న సామగ్రిని అధికా రుల సమక్షంలో ధ్వంసం చేశారని హైకోర్టు ఆదేశాలను కూడా కాలరాశారని బాధిత లింగభేరి తులసీదాస్, అనుచరులు న్యాయవాది ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ స్థలము పై బుధవారం ఉదయం సమ యంలో మునిసిపల్ కమీషనర్, ఆఫీస్ స్టాఫ్, రెవిన్యూ డిపా ర్ట్మెంట్, ఆర్. ఐ, సర్వేయర్, వీ.ఆర్.ఒ., పోలీస్ డిపార్ట్మెంట్ వీరంతా కలిసి మా స్థలము లో వున్న మోటార్, సిమెంట్ స్తంబాలు ధ్వంసం చేశారు.దీంతో మాకు బాగా నష్టం వాటి ల్లింది. బ్రతుకుడానికి దారి లేకుండా బారి నష్టం చేసారు. దీని అంతటకు ప్రభుత్వం బాధ్యత వహించాలి, ప్రభుత్వం దగ్గర ఉండి సామాన్య ప్రజలు పై ఇలా చేస్తె మా లాంటి ప్రజలు పరిస్థితి ఏమిటి అని బాధితు లు వాపోయారు.

ఆటో, క్యాబ్, మాక్సీ కార్మికులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-నరసన్నపేట: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్రీ శక్తి పథకం వలన ఆర్థికంగా నష్టపోతున్న ఆటో, క్యాబ్, మాక్సీ కార్మికులకు ఆదుకోవాలని నరసన్నపేట పట్టణానికి చెందిన డ్రైవర్లు అన్నారు. బుధవారం సి.ఐ.టి.యు పిలుపు మేరకు పట్టణంలో ఉన్న పలు ఆటో స్టాండ్‌కు చెందిన డ్రైవర్లు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి, తహశీల్దార్, టి.సత్యన్నారాయణకు వినతి పత్రం అందచేశారు. అనంతరం ఆటో, క్యాబ్, మాక్సీ నియోజకవర్గం కన్వీనర్, కాల నరసింహ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉచిత బస్సు ప్రయాణ పథకం వలన ఆటోలు, క్యాబ్‌లు, మాక్సీలు నడుపుతున్న డ్రైవర్ల ఆదాయం తగ్గిపోయిందని, దీనివలన కుటుంబాలను పోషించుకోలేక, అప్పులపాలవుతున్నామని తెలిపారు. ఆటో కార్మికులకు కూటమి ప్రభుత్వం రూ.30వేలు ఆదాయం అందచేయాలని, థర్డ్ ఇన్సూరెన్స్, రోడ్ టాక్స్, టోల్ ఫీజు 30శాతం తగ్గించాలని కోరారు. అలాగే జీ.వో నెం-21రద్దు చేయాలని, ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. అంతేకాక పెట్రోల్, డీసెల్ ధరలు తగ్గించాలని, నరసన్నపేటలో ఆక్రమణలు తొలగించి, అన్ని రూట్లుకు స్టాండ్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు ఆటో స్టాండ్‌కు చెందిన కార్మికులు, డి.ఉమ, యు.శ్రీనివాసరావు, జి.వేంకటేష్, డి.రమేష్, కె.చిరంజీవి, కర్రి ఢిల్లేశ్వరరావు, పూతి రాంబాబు, బాల సుబ్బారావు, వరకవి బాలకృష్ణ, సముద్రం మోహన్‌రావు, డి.రమణారావు తదితరులు పాల్గొన్నారు.